దానత్రయం

జేవేటి
వెంకటసుబ్బారావు

"అమ్మగారూ! – బయట నుంచి పనిమనిషి ఎల్లమ్మ గావుకేక వినబడింది

'ఓయ్! వస్తున్నా" అంటూ చేస్తూన్న పనిని సగంలో వదిలేసి కొంగుతో చేతులు తుడుచుకొంటూ వంటింట్లోంచి బయటికి వచ్చింది నా శ్రీమతి రమ.

"కాస్తంత కూరో, పచ్చడో వెయ్యండమ్మా! అది లేందే నోట్లోకి ముద్ద దిగదు ఈ రాణీగారికి" అంటూ సుతారంగా పక్కనున్న కూతురు మల్లి నెత్తిన మొట్టింది ఎల్లమ్మ

నిత్యం ఉండేదే ఈ గొడవ" అనుకుంటూ, ఫ్రిజ్ అలాగే అని, జాడీలోంచి గరిటతో కొత్తావకాయని తీసుకు వచ్చి వేసింది రమ

'వస్తానమ్మా' అంటూ రెండడుగులు వేసి– మళ్ళా వెనక్కి వచ్చి,

'ఎల్లుండే దీపావళి పండగంట! కనీసం మూడు డబ్బాలకి తక్కువ కాకుండా బియ్యం వేస్తే గానీ ఊరుకోనమ్మ గారు. ముందుగానే చెప్పున్నా అంటూ హెచ్చరించి మరీ వెళ్ళిపోయింది ఎల్లమ్మ

ఆ షాక్ నుంచి తేరుకోవడానికి మా ఆవిడకి చాల సేపే పట్టింది ఎల్లమ్మ కోరికలు తీర్చకపోతే రాగల, తీవ్ర పరిణామాలను గుర్తుకు తెచ్చుకొని

హడిలిపోయింది మా ఆవిడ రమ చేస్తూన్నది టీచరు ఉద్యోగమే అయినా తనకి పనిభారం ఎక్కువనే చెప్పాలి ఉదయాన్నే లేచి ఇంట్లో పనులు చక్కబెట్టుకొని వంట ముగించి హడావిడిగా నాలుగు మెతుకులు కొరికి, కూడా టిఫిను బాక్సు తీసుకు వెడితే ఇక సాయంత్రమే యింటి ముఖం చూడ్డం!

అయినా ఎందుకు రమా నీకీ శ్రమ? హాయిగా యింట పట్టున కడుపులో చల్ల కదలకుండా కూర్చోవచ్చు కదా అని నేనంటే

మీరూరుకోండి చదువుకున్న ఎమ్మే చదువుకి కాస్తయినా సార్థకత ఉండాలి కదా! ఇంట్లో వుండి మాత్రం ఒక్కదాన్నీ చేసేదేముంది. గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోడం తప్ప అంది

సరే– నీ యిష్టం అన్నా వేరే చేసేదేం లేక

మా పెద్దబ్బాయి ఎక్కడో రాజస్థాన్‌లో చదువుతున్నాడు రెండోవాడు టిన్‌లో ఉన్నాడు పొదున్న స్కూలుకి వెడితే సాయంత్రమే తిరిగి రావడం, మరి యిలాంటి పరిస్థితిలో ఇంట్లో ఒక్కరికీ పొద్దుపోవడం కష్టంగా వుండేది, అప్పే చేసిన టీచరు ఉద్యోగం కష్టపడకుండానే వచ్చింది, రమకి

'ఏమండీ రమాదేవీ! మీకెందుకండీ ఈ ఉద్యోగం? మీ వారు హాయిగా రెండు చేతుల్తో సంపాయిస్తున్నారు కదా!' – అని పొరుగు అమ్మలక్కలంటే–

'చూడండి, మా పెద్దబ్బాయి ఎక్కడో దూరంగా వుండి చదువుతున్నాడు. వాడి చదువుకి చాలా అవుతోంది నిజం చెప్పాలంటే మా కీనాడు డబ్బు అవసరం ఎంతయినా వుంది ఏదో ఖన్నీళ్ళకి వేన్నీళ్ళు తోడుగా నేనీ ఉద్యోగం చేస్తున్నా ఈ ఉద్యోగం కారణంగా ఇంట్లో భర్తనీ, పిల్లాడినీ పస్తులుంచడం లేదు. వాళ్ళ అవసరాలను చూసుకున్నాకే గడప దాటుతున్నాను. అంతెందుకు? నేను సంపాదించే ఆ ఐదు వందలు నెలనెలా మీరిస్తానంటే ఈ క్షణమే నేను ఉద్యోగానికి రాజీనామా యిచ్చేస్తాను. సరేనా?" అని వాళ్ళ నోరు మూయించేది."

మాకు ఆడపిల్లలు లేకపోవడం వల్లనో యేమిటో గానీ, మల్లిని చేరదీసి ఆ పిల్లని తన కూతురులా చూసుకునేది రమ ప్రతీ పండక్కీ దానికి కొత్త బట్టలు కుట్టించేది

"మల్లమ్మకి నాలుగక్షరమ్ముక్కలు వస్తున్నాయంటే అంతా మీ చలవే తల్లీ" అనేది ఎల్లమ్మ అప్పుడప్పుడు– తీరిక వేళల్లో రమ, మల్లిని కూర్చోబెట్టి దాని చేత నాలుగు ప్రార్థనా శ్లోకాలు వల్లె వేయించేది మల్లి గొంతులో కోయిల పాడేది.

కోయిలకి మాత్రం కులమంటూ ఏముంది గనుక! రమ వస్త్రదానం గురించి

"మరీ అంత మంచితనం పనికిరాదు రమా! అని నేనంటే–

"పొన్లెద్దురూ! వస్త్ర దానం మంచిదని చెబుతారు. ఇంకొకళ్ళకి పెడితే భగవంతుడు మెచ్చి అంతకంతా తిరిగి మనకే యిస్తాడు" అనేది.

"ఏమో నా భయం నాది రమా! నువ్వు ఎల్లమ్మకి బియ్యం కావాలంటే బియ్యం పెడుతున్నావు. అన్నం అంటే అన్నం పెడుతున్నావు. ఎల్లమ్మ కూతురికి పండగ పండగకి కొత్త బట్టలు కుట్టిస్తున్నావు. అంతా బాగానే వుంది. ఈ కృతజ్ఞత దాని మనసులో నూ వుండాలి కదా!" అని నేనంటే

"ఏమో! నా మనసుకి మంచిదనిపించింది నేను చేస్తున్నాను. అయినా ఏ పని చేసినా నిష్కామంగా చెయ్యాలంటారు కదా, ఫలితం ఆశించకుండా" అనేది.

కాని రమకేం తెలుసు. అన్న ప్రకారం బియ్యం ఎప్పుడయినా పెట్టకపోతే పండక్కి కూతురికి బట్టలు కుట్టించకుండా ఉన్న సందర్భంలో, ప్రత్యక్షంగా ఏమీ మాట్లాడకపోయినా, పరోక్షంగా వాళ్ళ ముందూ, వాళ్ళ ముందూ ఎల్లమ్మ అనడం నేను నా చెవులతో విన్నా "ఆ రమమ్మ గారంతే. ఉద్యోగం చేస్తున్నానన్న గర్వం. ఒక్క పండక్కి పిడికెడు మెతుకుల్ని ఎదల్చదు. ఒక్క గుడ్డ ముక్కయినా యిచ్చిన పాపాన పోలేదు. ఇచ్చినా చిరుగు పాతో, రంగు వెలిసో చీటీ గుడ్డో ముఖాన కొడుతుంది. వేలకి వేలు సంపాయిస్తున్నా ఉత్తి డబ్బు మనుషులు. ఇలాంటి చోట కొలువుకి ఒప్పుకోడం నాదే తప్పు" అనేది రుసరుసలాడుతూ. చెప్తే బాధ పడుతుందని ఈ విషయాన్ని నేనెన్నడూ రమ చెవిన వేయలేదు.

* * * *

ముందు నోటీసు లాంటిదేం లేకుండా ఎల్లమ్మ ఆ రోజు పనిలోకి రాలేదు, బారెడు పొద్దెక్కినా. ఇంటి పనిలో తల మునకలవుతోంది రమ. ఆ పూటకి స్కూలుకి శలవు పెట్టేసింది. ఆఫీసులో ఇన్స్పెక్షన్ ఉండడంతో నేను కాస్త పెందరాలే ఆఫీసుకి బయల్దేరి వెళ్ళాను. "భోజనానికి మధ్యాహ్నం వస్తాన్లే" అంటూ.

మధ్యాహ్నం ఆఫీసు నుంచి వచ్చేసరికి రెండయింది. నా రాకని గమనించి మా యింటి వాళ్ళమ్మాయి కమల వచ్చి "ఆంటీ మీ రొస్తే ఈ తాళం చెవుల్ని యివ్వమన్నారు. మిమ్మల్ని భోం చేసెయ్యమని చెప్పారు" అని తాళం చెవులిచ్చింది.

"అంటీ ఎక్కడికి వెళ్ళిందో చెప్పిందామ్మా?" అని అగాను.

"తెలియదు అంకుల్" అంది కమల. బహుశ రమ తెలిసిన వాళ్ళింటికి వెళ్ళిందేమో" అనుకొని భోంచేసి తాళం. చెవుల్ని పైన యిచ్చేసి ఆఫీసుకి వెళ్ళిపోయాను.

గోదావరి ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ సంస్థను ప్రగతి పథంలో పురోగమింపజేస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. గోపాలకృష్ణకు న్యూఢిల్లీలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌వారు అందజేసే ప్రతిష్ఠాత్మకమైన 1989 మార్కెటింగ్ మాన్ ఆఫ్ ది ఇయర్ సిల్వర్ అవార్డ్ లభించింది. ప్రైవేటీ లిగ్నైట్ కార్పొరేషన్ స్థాపించిన ఈ అవార్డును వ్యాపార రంగంలో ఇతోధిక విజయాలు సాధించిన వ్యక్తికి ఏటేటా అందజేస్తారు. ఈ అవార్డుతోపాటు ఐదువేల రూపాయల నగదు బహుమతి కూడా లభిస్తుంది. ఢిల్లీలో 1989 జనవరి నాలుగున జరిగిన పదహారవ అంతర్జాతీయ మార్కెటింగ్ కాంగ్రెస్ ప్రారంభ సమావేశంలో శ్రీ గోపాలకృష్ణకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ రమేష్ భండారీ ఈ అవార్డును బహూకరించారు.

సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చేసరికి అనవాయితీ ప్రకారం చాలా ఆలస్యమయింది. వస్తూనే. మా రెండో వాడు "డాడీ! మమ్మీ యివ్వాళ ఓ పెద్ద ఎడ్వంచర్ చేసింది" అంటూ "చెప్పు మమ్మీ" అన్నాడు.

"ఏమిటి రమా? ఏమిటి విశేషం" అన్నా కుర్చీలో జార్లబడుతూ.

"ఉండండి– ముందు ఈ వేడివేడి కాఫీ తాగండి". అంది రమ కాఫీ కప్పు నా చేతి కందిస్తూ.

"అవును, నిజంగా బాబీ అన్నట్టు పెద్ద ఎడ్వంచరే అది. అసలేం జరిగిందనుకున్నారు?

పొద్దున్న మీరు ఆఫీసుకి వెళ్ళిన అర్ధ గంటకి ఎల్లమ్మ వచ్చింది లబోదిబో మంటూ. వాళ్ళాయన పుల్లయ్య సైకిలు రిక్షా తొక్కుతారు తెలుసు కదూ! అతను తొక్కుతూన్న సైకిలు రిక్షాని ఎదురుగా దూసుకు వస్తూన్న లారీ ఢీ కొట్టిందిట. పుల్లయ్యకి గాయాలు తగిలి అతన్ని ఆస్పత్రిలో చేర్చారని – రక్తం బాగా పోయిందని, మందులు కొనడానికి అర్జంటుగా డబ్బు కావాలంటూ వచ్చింది.

"వస్తున్నా– ముందు పద" అంటూ అదరా బాదరాగా చీర మార్చుకొని రెండొందలు పర్సులో వేసుకొని తాళం చెవుల గుత్తిని పై వాళ్ళింట్లో యిచ్చి దాని కూడా ఆస్పత్రికి బయల్దేరాను గాయాలు తగిలి, పుల్లయ్యకి రక్తం బాగా పోయిందని, ఆ గ్రూపు రక్తం రెడీగా దొరకలేదని, రక్తం ఎక్కించకపోతే పుల్లయ్య ప్రాణానికే ముప్పు వస్తుందని డాక్టరు చెప్పారు. వెంటనే నా రక్తం సరిపోతుందేమో చూడమన్నాను. డాక్టరు టెస్టు చేసి 'ఓకే' అని నా రక్తాన్ని తీసి పుల్లయ్యకి ఎక్కించాడు.

"సమయానికి వచ్చి అతడి ప్రాణాలు కాపాడారు మేడమ్ థాంక్యూ" అన్నాడు డాక్టరు. హాస్పటల్ నుంచి వచ్చేసరికి మధ్యాహ్నం మూడయింది. పాపం పుల్లయ్య బతికాడు. అదే పదివేలు" అంది రమ ఆమె కళ్ళల్లో ఏదో అనిర్వచనీయమయిన తృప్తి ఆనందం!"

"కంగ్రాట్స్ రమా" అన్న నేను మా ఆవిడ్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ.

మర్నాడు ఉదయాన్నే ఎల్లమ్మ వాళ్ళాయన్ని వెంట బెట్టుకుని రిక్షా దిగి, మెల్లగా అతన్ని నడిపించుకుంటూ మా యింటికి తీసుకు వచ్చింది.

"అమ్మగారూ!" పిలుపు విని ముందు గదిలో గడ్డం గీసుకుంటోన్న నేను బయటికి తొంగి చూస్తే, ఎల్లమ్మ, పుల్లయ్య కనబడ్డారు.

"అదేమిటి ఎల్లమ్మా! పుల్లయ్యని రెస్టు తీసుకోనీయకుండా, గాయాలు మానకుండా అలాగే తీసుకు వచ్చేసావ్!' అన్నా.

'ఎవరూ?" అంటూ రమ లోపల్నుంచి వచ్చింది

"ఓ ఎల్లమ్మా, పుల్లయ్యా- మీరా? ఏమిటి విశేషం? పొద్దున్నే వచ్చారు యిద్దరూ! ఏవంటున్నాడు పుల్లయ్య?- కులాసానా?" అంది రమ ఆదుర్దాగా

ఇద్దరూ చేతులెత్తి మాకు నమస్కరించారు 'కృతజ్ఞత నిజస్వరూపం కనుకొలకుల్లో నిలిచిన నీరు' అని విజ్ఞులన్నారు వాళ్ళ కనుకొలకుల్లోంచి నీరు చిప్పిల్లింది.

దానకర్ణుడు

"భగవంతుడెక్కడున్నాడో నాకయితే తెలీదు గానీ, నిన్న అమ్మగారు సమయానికి వచ్చి ఆదుకోకుంటే మా సంసారం గంగపాలయి వుండేదయ్య గారూ! నా పసుపు కుంకుమ నిలిచాయంటే అందుక్కారణం అమ్మగారే మీరిద్దరూ పిల్లా పాపలో, కలకాలం సుఖంగా ఉండాలి' అదే ఆ భగవంతుణ్ణి మేం కోరుకునేది' అంటూన్న ఎల్లమ్మతో, పుల్లయ్య తన వంతు మాట కలిపాడు.

'నాదేముంది ఎల్లమ్మా, అంతా ఆ ఏడుకొండల వాడి దయ అంది రమ ఆనందంగా వాళ్ళకేసి చూస్తూ

అవును మరి! ఆకలి వేసినప్పుడు అన్నం పెట్టి ఆకలి తీరిస్తే, ఆ ఆకలి తీరిన కొద్ది గంటల్లోనే అవతలి వ్యక్తి ఆ సహాయాన్ని మరవచ్చు. పాత బట్టలుంటే రెండు పడెయ్యమ్మా, కట్టుకోడానికి గుడ్డముక్క లేద'ని యాచించిన వాళ్ళకి కొత్త బట్టలు కుట్టించి ఇస్తే అది గొప్ప విషయమే! కాని ఏడాదో, రెండేళ్ళో అయేసరికి ఆ బట్టలు మాసి, చిరుగులు పడితే ఆ సహాయానికి అంతటితో 'తెర' పడినట్టే!

కానీ, ప్రాణాపాయ స్థితిలో వున్న వ్యక్తికి రక్తదానం చేసి ఆ మనిషిని ఆదుకొని, తద్వారా ఓ సంసారాన్ని నిలబెట్టగలిగితే, ఆ సహాయాన్నందుకున్న వ్యక్తి, తను జీవించి వున్నంత కాలం తాను పొందిన సహాయాన్ని, ఆ సహాయాన్నందించిన మహానుభావుణ్ణి మరచిపోడు, మరువలేడు. ఎందుకో తెలుసా? అతనిలో నర, నరాన ప్రవహించే రక్తం పూర్తిగా అతనిది కాదుగా! అందుకే అన్నదానం కన్నా, వస్త్రదానం కన్నా, కూడా రక్తదానం ముమ్మాటికీ గొప్పది అత్యంత విలువయినది నిజానికి దాని కదే సాటి!!!

* * * *

(రక్త 'దానకర్ణులు'గా పేరెన్నికగన్న కాలికట్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ టి. యన్. జయచంద్రన్, శ్రీ సుర్జిత్‌సింగ్ సహాని (మద్రాసు) గార్లకు కృతజ్ఞతలతో . రచయిత)



తెల్ల మచ్చలు

ఇటీవలనే కనుగొన్న మా ఔషధాన్ని పై పూతగా వాడినట్లయితే 3 రోజులలో తెల్లమచ్చలు రంగు మారతాయి. క్రమేపి చర్మం మామూలు రంగుకి వస్తుంది చికిత్స కోసం పూర్తి వివరాలు వ్రాయండి.

SHYAM AYURVED BHAVAN (AP)
P O KATRI SARAI (GAYA)

తెల్ల మచ్చలు

మా మందు వాడుట వల్ల పెలుపల, లోపల గల మచ్చల రంగు 36 గంటల్లో మారును త్వరగా వాటిని నివారించును చికిత్స కోసం పూర్తి వివరాలతో రాయండి ఒక పీసా ఉచితంగా పొందండి ఎడ్రస్సు ఇంగ్లీషులో వ్రాయండి

JUGAL KISHOR VAID (NO55),
P.O. KATRISARAI (GAYA)

తెల్ల జుట్టు

మా చికిత్స వల్ల తెల్ల జుట్టు నల్ల రంగులోమారును ఇక ముందు తెల్ల జుట్టు రాకుండా నివారించును మీ యొక్క చిరునామాను ఇంగ్లీషులో వ్రాయండి పోస్టేజి ఛార్జీలతో సహా చికిత్సకు రూ 100 లు

NASHIM DAWAKHANA (NO55),
P.O KATRISARAI (GAYA)

తాజా వార్తలకు
ఆంధ్రపత్రిక దిన పత్రిక
చదవండి.